


# క్వొశ్చన్ పేపర్స్

'ప్రేమ'

ఆఁ. ఇంతకీ రేటెంతో ఖచ్చితంగా నిర్ణయించారు కాదే. ఎంత నిర్ణయించా రేమిటి? ఇదిగో చూడండి, నేను చెప్పే దేమిటంటే, ఎంత రేటు నిర్ణయించినా, అది మనందరికీ కాస్త ఎక్కువ మోతాదులోనే గిట్టుబాటయ్యేట్టు ఉండాలి తెలిసిందా? ఆఁ." తన ఉపన్యాసం ముగించి, కుర్చీలో జేరగిలబడ్డాడు రాఘవయ్యగారు.

రాఘవయ్య, రంగబాబు, విశ్వమూర్తి, కృష్ణారావు, నల్గురూ ప్రాణమిత్రులు, వాటాదార్లు, రాజకీయ వేత్తలు. వాళ్ళు నలుగురే ఆ ఊరంతటికీ పెద్దలు. వారి నల్గురి మాటే ఆ ఊరి ప్రజలందరికీ వేద వాక్యం. దీనికి కారణం వారందరికీ పుష్కలంగా డబ్బు, పరపతి, రాజకీయపుష్టి. నిండుగా, దండిగా ఉండటమే. ఈ హోదాలను అడ్డు పెట్టుకొనే వారు నలుగురు, దుష్ట చతుష్టయం లాగా తామే ఊరికి రాజుల్లాగ బ్రతుకు తున్నారు.

వీళ్ళందరిలోకి అగ్రజుడు విశ్వమూర్తి. 'విశ్వమూర్తి మాటంటే మిగతా ముగ్గురూ తప్పనఒప్పేసుకుంటారు. వాళ్ళల్లో వాళ్ళకి ఎప్పుడన్నా ఏకాభిప్రాయం కుదరకపోతే, దుది నిర్ణయం విశ్వమూర్తికే వదిలేస్తారు వాళ్ళంతా.

అవి పరీక్షల రోజులు. విశ్వమూర్తి కొడుకు, రాఘవయ్య కూతురు ఇద్దరూ ఆ యేడు ఇంటర్మీడియేట్ పరీక్షలు రాయబోతున్నారు. సహజంగా వంశాచారంగా వచ్చిన సోమరితనంవల్ల, తన తండ్రి 10 వ తరగతి పాసు కావడంలో తనకు చూపిన 'రాచబాట' వల్ల, విశ్వమూర్తి కొడుకు బుజ్జికి చదువు మీదే లెక్కలేకుండా పోయింది. ఇక, పంతుళ్ళ మీద భక్తి గురించి వేరే చెప్పక్కర్లేదు.

అలాగే, చిన్నప్పటినుంచి, గారాబంగా ముద్దుగా పెరిగినదగుటవల్ల, వాళ్ళ వాళ్ళ రాజకీయ గొడవలకారణంగా తన సంగతి తండ్రి అంతగా పట్టించుకోక పోవడంవల్ల, 'బుజ్జి' బావకి జోడీగానే తయారయ్యింది రాఘవయ్య కూతురు 'పద్మ'.

ఆ రోజు సమావేశం విశ్వమూర్తిగారి యింట్లో. సహజంగా ఏదైనా పెద్దవిషయం గురించి ఆలోచించే టప్పుడు మాత్రమే అక్కడ సమావేశమౌతారు అంతా. ఆనాటి చర్చాంశం, విశ్వమూర్తిగారు తన ఆర్థిక, రాజకీయ పలుకుబడినంతా ఉపయోగించి తెచ్చిన ఇంటర్మీడియేట్ పరీక్షా పత్రాల గురించి. ఆ పత్రాలను తమ పిల్లలిద్దరు మాత్రమే చదివి ప్యాసయినందున ప్రయోజనమేమి లేదనీ, క్రిందటిసారి లాగానే పేపర్లను ఎవరో కొందరు పేద విద్యార్థులకు (విద్యలో పేదవాళ్ళు సుమండీ!) వారి సహాయార్థం ఏదో, కొంతధరకి (లాభం మాత్రం ఖచ్చితంగా ఉండేట్లు) అందజేద్దామని, దాని ద్వారా పాపం, ఆ పేద విద్యార్థులు ఈ ఏటికి గట్టెక్కి, ఇకపైనయినా బుద్ధిగా చదువుకుంటారని, ఆ విధంగానైనా దేశానికి, తమ తోటి వారి పుత్రులకు, తద్వారా వారి కుటుంబాలకు సేవ చేద్దామనే ఉద్దేశ్యం. విశ్వమూర్తిగారి బుర్రలో ప్రవేశించినదే తడవుగా, మిగతా ముగ్గురి యిళ్ళకు కబురు వెళ్ళడం, వారు ముగ్గురూ రెక్కలు కట్టుకొని వచ్చి వాలడం జరిగిపోయింది.

ఏదో, పెద్దవాడు. ఎంత కాదన్నా తమ కన్నా ఎక్కువ విషయాలు తెలిసినవాడనే గౌరవం ఉండడంచేత, రాఘవయ్య మాటలోని అంతరార్థాన్ని జాగ్రత్తగా ఆలోచించసాగారు మిగతా వాళ్ళంతా. కాస్సేపటికి తర్వాత కృష్ణారావుగారు లేచి నిలబడ్డారు. గొంతు సవరించుకొని మెల్లిగా యిలా అన్నారు. "మిత్రులారా! నేడు మనం చేయబోయే పని, చాల భారమైనది. దీనిని ఎంతో శ్రద్ధగా, జాగ్రత్తగా నిర్వహించాల్సిన బాధ్యత మనందరి పైనా ఉన్నది. ఇందులో ఏ ఒక్కరు కాస్త తొణికినా, మన అసలుకే మోసం వస్తుంది. మనం చెయ్యా

బోయే పని. ఎందరో భావి భారత పౌరులను తీర్చి దిద్దవలసింది. ఈనాడు మన దేశం నిండా విద్యాధికులు ఎందరూ ఉన్నా, వారందరికీ సరైన విజ్ఞానం ఉందని చెప్పలేం. అలాగే నేడు మన 'బిజ్జీ', పద్మలు ఇంటర్మీడియేట్ దాకా వచ్చారుగానీ, వారికి ఏమాత్రం సరైన జ్ఞానం అబ్బలేదు. అసలు నన్నడిగితే వీళ్ళ తప్పేంలేదంటాను. నేటి విద్యా విధానంలోనే ఉంది ఉన్న లోటంతా. అసలు మొదట ఆ కీలకాన్ని మారిస్తే మెల్లిగా విద్యార్థులంతాకూడ మారగలరు. నేడు క్వశ్చన్ పేపర్లు పాపం, పిల్లలకు ఎంతో కఠినంగా యిస్తున్నారు. దాంతో మనవాళ్ళు అవి రాయలేక కాపీలు కొట్టడంలాంటి పనులు ఎప్పుడూ జరుపుతూనే ఉన్నారు. అందువల్ల పిల్లలు ఎలాగైనా చూసే రాస్తున్నారు కనుక, వారికి మంచిగా పేపర్లు ముందుగానే అందిస్తే సరిపోతుందిగదా! కానీ, ఈ జ్ఞానం మన ప్రభుత్వానికి ఉంటేనా? ఊహూ ఉండదు. ఎందుకుంటుంది.... కనుక దేశసేవకై జన్మించిన మనం, దేశ సౌభాగ్యానికి నడుం కట్టిన మనం, ఈ పనికి పూనుకోవాలి. చెడిపోతున్న విద్యార్థిలోకాన్ని మెరుగుపరచి, వారికి సరైన జ్ఞానం బోధించాలి. మరి యింక కూర్చుంటా—నమస్తే." అంటూ తన గంభీరోపన్యాసం ముగించి, సీట్లో కూలబడి, గబగబా గ్లాసుడు నీళ్ళు తాగేశాడు. అప్పుడు విశ్వమూర్తిగారు లేచి — మెల్లగా ఇలా అన్నారు.

"సోదరులారా! ఇంతవరకూ శ్రీకృష్ణారావుగారు, రాఘవయ్యబావగారు చెప్పినట్లు విద్యార్థిలోకాన్ని బాగు చెయ్యడానికే, వారిని ప్రోత్సహించి చదివించడానికే, మనం ఈ పేపర్ల బిజినెస్ ప్రారంభించాం. కాకపోతే, ఇందులో ఏదో తృణమో పణమో లాభం అంటూ ఉండాలి గనుక, మనకు శ్రేయోదాయకంగా ఉండేట్లు, అందరికీ అందుబాటులో ఉండేట్లు, సెట్టు ఒకటికి రెండు వేల రూపాయలుగా నిర్ణయించాను. దానికి మీ అందరి సలహా సహకారాలు, పూర్తి సహాయం అందజేసి, మన బిజినెస్ శ్రేయోదాయకంగా నడిచేటట్లు, మనమంతా కాస్త కళకళలాడేట్లుగా చూడవల్సిందిగా కోరుతున్నాను." అంటూ కూర్చున్నారు.


విశ్వమూర్తిగారు మాట్లాడిన తరువాత, అందరు రంగబాబు వైపు తిరిగారు. నేనేమీ మాట్లాడేది లేదన్నట్టు తల ఊపాడు రంగబాబు. ఆ రోజు చర్చ ముగింపులో, ఎవరి పెట్టుబడులు, ఎవరి లాభాల విషయాలు వారు తెలిసికొని, సంతోషంతో యింటి ముఖం పట్టారు అందరు.

* * *

నెల రోజులు గడిచిపోయాయి. తెల్లవారితే పరీక్షలు. అప్పటివరకు వచ్చిన కలక్షన్లు యింకోసారి లెక్క పెట్టుకొని, తృప్తిగా నిట్టూర్చాడు విశ్వమూర్తి. "తనంతటి గొప్పవాడు, తెలివైనవాడులేడనుకున్నాడు. అవును ఎలా ఉంటారు? ఈనాడు తన అనుచరుల ద్వారా ఆంధ్ర దేశమంతా వెదజల్లబడ్డాయి క్వశ్చన్ పేపర్లు. పల్లె పల్లెల్లో, మారుమూల గ్రామాల్లో సైతం అందజేయబడ్డాయి. ప్రతి మాలీ మరీ కొంటున్నారట పేపర్లు. అవును మరి. ఎందుకు కొనరు? చదివి ఏడ్చిన రకాలేగనా? ఆరు నెలలనుంచి. ప్రత్యేక రాష్ట్రం, ప్రత్యేక రాష్ట్రం అని పడిచచ్చారు. ధాంలో అది కాస్తా తుస్సుమని. పరీక్షలు ఎదుటగా వచ్చి నిలిచేసరికల్లా, తెల్లమొహాలు వేసేసి, నోళ్ళు వెళ్ళబెట్టేశారు. పిచ్చి వెధవలు. అటు రాజకీయంలోను, యిటు విద్యారంగంలోనుకూడా చెడ్డారు. మరి యిప్పుడు పేపర్లు కొంటూరంటే, ఎందుకు కొనరు? వచ్చినట్లు కొంటారు. అడుక్కొని మరీ కొంటారు. అంతదాకా, తాను మాత్రం తక్కువ తిన్నాడా? రెండురకాల పేపర్లు తెచ్చాడు. అసలు పేపర్లు తన కొడుక్కు ఉంచి, తప్పుడు పేపర్లు దేశంలోకి విసిరాడు. పాపం, పిచ్చి జనం. అవే కొంటున్నారు. అదే చదువుతున్నారు. ఆ మహా ప్యాసైతే మాటికి వచ్చినుంచి. వాళ్ళలోను, నా బంగారు తండ్రి ఒకడు. పాపం, రాఘవయ్య పిచ్చాడు. పేపర్లు తన కూతురు తప్పిందని తెలిస్తే ఎంత బాధ పడిపోతాడో. ఏంచేస్తాం, తప్పదు మరి," తన ఆలోచనా ప్రవాహానికి ఏదో అడ్డు తగిలినట్లైంది. ఈ లోకంలోకి వచ్చిన విశ్వమూర్తికి తనని ఎవరో పేరు పెట్టి పిలవడం వినిపించింది. గబగబా బైట కెళ్ళి చూశాడు. ఎవరో ఒకతను మంచి సూటు, బూటు వేసుకొని, నిలబడి ఉన్నాడు బయట.

అతణ్ని చూస్తుంటే విశ్వమూర్తికి అదేంటో గమ్మత్తుగా భయం ఆవహించింది అయినా లేని ధైర్యం తెచ్చుకొని, గంభీరంగా మొహం పెట్టి, "ఎవరయ్యా నువ్వు? ఏం కావాలి నీకు?" అని అడిగాడు గబగబా. ఆ వచ్చిన వ్యక్తి చిరునవ్వు నవ్వుతూ పదండి విశ్వమూర్తిగారు, లోపలికెళదాం. మరేయింత బైటేనా మాట్లాడేది, 'రహస్యాలు' అన్నాడు. 'రహస్యాలు' అనే మాట నొక్కి మాట్లాడుతూ— అలా అంటూనే లోపలికి ప్రవేశించేశాడు. ఇంక అతణ్ణీ అనుసరించక తప్పలేదు విశ్వమూర్తికి.

లోపలికి రాగానే, తనంతట తానే కుర్చీలాక్కొని కూర్చొన్నాడు ఆ ఆగంతకుడు, స్వతంత్రంగా. అతని ప్రవర్తనకు తెల్లబోతూ, ఎదురుగా మరో కుర్చీలో కూలబడ్డాడు, విశ్వమూర్తి. ఇప్పుడు చెప్పు, ఏమిటి సంగతి? అన్నట్లు చూస్తూ. ఆ క్రొత్త మనిషి మెల్లిగా, చిన్న గొంతుతో "నేను, గుంటూరులో ఒక లెక్చరర్ నుండి.

నాణ్యతకు, మన్నికకు 'శుమిండ్' బ్రాండ్
ఇడ్లీ స్టాండ్లు, ఇడ్లీ పాట్సు, మిల్కు కుక్కర్లనే
వాడండి.
వంటయింటి శోభకు 'శుమిండ్' వంట సామాగ్రులు.
అన్ని స్టెయిన్ లెస్ స్టీలు షాపులలోనూ,
మా వద్ద బజార్లలోనూ లభించును.
తయారు చేయువారు :
శుభోదయ మెటల్ ఇండస్ట్రీస్
భీమవరం (A.P.)

## ఉగాది శుభవేళ

—త్రిశంకుడు

నా మదిలోన మెదిలెను
ఒక వినూత్న భావము
ఆ భావమే సంధ్యారాగమై
సుమధుర మంజులరావమై
నాలోన ఆశలను
రేకెత్తించ సాగెను—
చీకటి నిండిన బ్రతుకులలోన
శిథిలమైన హృదయాలలోన
ఈ ఉగాది శుభవేళ
చిరుదీపం వెలుగుతుందని
ఒక వినూత్న భావము
నామదిలోన కదలాడెను

---

పేరు రామ్మూర్తి. మీ దగ్గర ఏదో, అవే, ఇంటర్మీడియేట్ క్వశ్చన్ పేపర్లు ఉన్నాయని తెలుస్తేనూ...." నసిగాడు చివరలో.

"ఉహూ ! నీ కెవరు చెప్పారు ఆ విషయము ?" అని ప్రశ్నించాడు అనుమానంగా.

"అదేనండి...మన రాఘవయ్యగారి మనుషులట. నాకు గుంటూరులోనే కనబడ్డారండి. అన్ని విషయాలు చెప్పారండి నాకు." అన్నాడు.

"అమ్మయ్య" అనుకొని, "ఆఁ, డబ్బు తెచ్చావా మరి ?" అని అడిగాడు విశ్వమూర్తి.

"ఆఁ....ఆఁ, తెచ్చానండీ !" అంటూ ఒక పొట్లం తీసి, టేబిల్ మీద పెట్టాడు. పొట్లం విప్పి చూసిన విశ్వమూర్తికి, అందులోని నోట్లన్నీ లక్ష్మీదేవిలాగా కనబడ్డాయి. గబగబా అవి తీసుకొని, లెక్కపెట్టుకుని, సరిపోయాయన్నట్లు తృప్తిగా తలూపి లోపలికి వెళ్ళాడు విశ్వమూర్తి.

పేపర్లు తీసికొని బైటకి వచ్చిన విశ్వమూర్తికి ముందుగదిలో కన్పించిన దృశ్యం. నిశ్చేష్టుణ్ణి చేసింది. అతని బుర్ర తిరిగిపోయింది. కళ్ళుబైర్లు కమ్మాయి. ఎదురుగా పోలీస్ ఇన్స్పెక్టర్లు, పోలీసులు. ఇందాక వచ్చిన వ్యక్తికోసం వెతికాయి విశ్వమూర్తి కళ్లు చకచకా ప్రక్కనేఉన్నాడు. అతను నవ్వుతూ.

మిష్టర్ విశ్వమూర్తి. ఆంధ్రదేశంలో ఇప్పటికి రెండేళ్లుగా ప్రతి సంవత్సరం క్వొశ్చన్ పేపర్లు బయటపడటం. అవి భారీ యెత్తున అమ్మబడటం, జరుగుతోంది. ఆ స్వార్థపరులు, దేశ-ద్రోహులు ఎవరా ! అనే విషయం అర్థంగాక, బుర్రలు వేడెక్కిన, ఎడ్యుకేషనల్ బోర్డువాళ్ళు, యూనివర్సిటీల వాళ్ళు, చివరకు పోలీసులు కూడ సి.ఐ.డి. కి రిపోర్టు చేశారు. వారి రిపోర్టుల నాధారంగా తీసికొని, వాళ్ళ ! సమస్యా పరిష్కారం చెయ్యడానికై నియోగించబడి, నేటికి వారి సమస్యనుపరిష్కరించగలిగేట్లు, నిన్ను పట్టుకొన్న ఘనత నాకే దక్కింది నీ మూలంగా మోసపోయిన ఎందరో అమాయక విద్యార్థులకునా బాధాతప్త శుభాశీస్సులు. ఈ నాటితో దేశానికి ఒక చీడపురుగు బాధ తొలగిపోతోంది. యికనైనా, ఈ సంఘం, విద్యార్థి లోకం బాగుపడతాయేమో ? సహజంగా ఎంతో కొంత చదవగలిగిన విద్యార్థులు కూడా మీరు చేసే యిలాంటి మోసపు పనులకు ఆహుతై పోతున్నారు. అందువల్ల, యూ ఆర్ అండర్ అరెస్ట్." అంటూ ముందుకి వచ్చి, చేతులకు బేడీలు తగిలించాడు.

"ఇంక పద. నడు, నడు." అంటూ ముందుకు తోశాడు ఒక ఇన్స్పెక్టరు. వాలిపోయిన తల ఎత్తేటపిక, సహనంలేకపోగా. ఆ సమయంలో తన సన్నిహితులు, చివరకు కన్నకొడుకు కూడా యింట్లో లేకపోవడం చాలా విచారం కల్గించింది విశ్వమూర్తికి. ఎవరికి తెలియకుండా రాత్రికి రాత్రే సెంట్రల్ జైలుకి తరలించబడ్డాడు విశ్వమూర్తి.

• • •

తెల్లవారింది. పరీక్షకి హాజరవుదామని. తెల్లవార్లూ కష్టపడి చదివిన వాళ్ళు బయటపడిన పేపరును ఆధారంగా కాపీలు తయారు చేసుకు వచ్చినవాళ్ళు ఎందరో, ఇంకెందరో, మరెందరో విద్యార్థులు తమ తమ కాలేజీలకు బయలుదేరారు. ఆ రోజు పేపర్లో వచ్చిన వార్త, అప్పుడే రేడియోలో చేస్తున్న 'ప్రత్యేక ప్రకటన,' ఆ విద్యార్థుల హృదయాలను ఉస్సూరనిపించింది.

"ఆంధ్రలో జరిగే ఇంటర్మీడియట్ పరీక్షల వాయిదా. పరిక్షా పత్రాలు బయటపడి, కొన్నిచోట్ల దొంగిలించబడిన కారణంగా ఇంటర్మీడియేట్ పరీక్షలు రెండు వారాల వరకు వాయిదా వేయడమైనది."

ఈ వార్తను చదివి, నీరుగారి పోయాయి ఎన్నో యువక విద్యార్థి హృదయాలు. "అయ్యో ! కొంప మునిగిందిరా." అనిపించింది. మరికొన్ని (పేపర్లుకొన్నజాతి) మనస్సులకు - "ఆఁ, ఈ యేటికి యింతేలే. అయినా మనమేం చేస్తాం. ఖర్మ, ఖర్మ." అనుకొన్నారు మరికొందరు. సర్లే, కానియ్యండి. ఏం చేద్దాం. ఇంకా కొంచెం బాగా చదువుదాం." అని సరిపెట్టుకొన్నాయి మరికొందరి మూగహృదయాలు.

జైల్లో వున్న విశ్వమూర్తి, రాఘవయ్యలకుమాత్రం తమకుపడ్డ ఏడేళ్ళ శిక్షకంటేను, తమ ఆస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారన్న వార్త కంటేకూడ, తమ మిత్రులిద్దరూ పరారీలో వున్నారనే విషయంకన్నా తమ పిల్లలు, పాపం పిచ్చివాళ్ళు, వాళ్ళిద్దరూ చదివిన పేపర్లు మళ్ళీ మార్చబడుతున్నాయనే వార్త, వాటిని వాళ్ళెలారాస్తారో అనే దిగులు ఎక్కువై పోయాయి. తోటివాడనే జాలికూడా లేకుండా రాఘవయ్యను కూడ మోసంచేసిన ఫలితం అనుభవిస్తున్నాననే బాధతో విశ్వమూర్తి, విశ్వమూర్తిని మోసం చేద్దామనే ఉద్దేశ్యంతో తాను రహస్యంగాతెచ్చిన అసలు పేపరు బయటపెట్టని ఫలితంగా ఈనాడు, యిలా అయాననే బాధతో రాఘవయ్య, ఒకరి నొకరు మూగగాచూస్తూ కూర్చున్నారు సెంట్రల్ జైల్లో గోడల నానుకొని.

*

## వైద్య సలహాలు

ప్రశ్న (బి) యస్. యల్. కుమారి నా ఎడమ చేతికి ఒకసారి ఒక డాక్టరు, నీరసంగా ఉన్నదని, బి12 ఇంజక్షన్ చేశారు.

జ : ఎవరో క్వేక్ దగ్గరకు వెళ్ళి ఉంటారు. ఆ మందు కండరములోనికి వెళ్ళకుండా, చర్మంక్రిందికి వెళ్ళి ఉంటుంది. చర్మంక్రింద గూడుకట్టుకపోయియుంటుంది. బి12 ఎప్పుడు, ఎక్కడ ఇవ్వాలోన్న ఆ డాక్టరుకు తెలియదు. తెలిస్తే, బాగా చదివిన డాక్టరు జాగ్రత్తగా ప్రవరిస్తాడు.

ప్ర : ......ఏలూరు, నాకు 35 సం॥లు. 19 సం॥ల వరకు అనాధ శరణాలయంలో అధికారులదయతో, చదువుకొని ప్రభుత్వోద్యోగం చేయుచున్నాను. 30 సం॥ల్లో వివాహం చేసుకున్నాను.

జ : మీరు అనాధ శరణాలయంలో పెరిగారు. దాన్ని హీనంగా భావించి మానసిక బలహీనతను పెంపొందించుకున్నారు. ఆ బలహీనతే, ఉద్రేకం, భయం కలిగినప్పుడు, వణుకుడునకు దారి చేస్తూన్నాయి. "గతంనాస్తి" తమ్ముడు. అవి మర్చిపోవాలి.

మీరు భార్యతో ఏకాంతంగా ఉన్నపుడు, ఆ బలహీనతే మిమ్మల్ని భార్యతో సక్రమంగా ఉండేట్లు చేయటం లేదు.

దానికితోడు మీరు, కాఫీ, సిగరెట్లు ఎక్కువగా వాడుచున్నారు. ఎక్కువ కాఫీ. ఎక్కువ సిగరెట్లు- కూడ 'వణుకుడును' (Tremors) కలిగిస్తాయి. ఇవన్నీ మానేసి, మీ పూర్వచరిత్రను విమర్శిస్తే, మీరు మామూలు మనిషిగా తయారౌతారు.

పై అలవాట్లు మాననంతకాలం, మీ రేమి మందులు తిన్నా అంతే, మమా !

— జొన్నలగడ్డ వీరాస్వామి